క్లుప్తంగా

6,7తేదీల్లో నీటి సరఫరాకు అంతరాయం

భువనగిరి టౌన్ : కరీంకూడ, ఘట్‌కేసర్ ప్రాంతంలో ప్రధాన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో ఈ నెల 6, 7తేదీల్లో భువనగిరి పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి పట్టణంలో సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన పలువురు నాయకులు సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలతమల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న దీక్ష

భువనగిరిటౌన్ : విద్యాశాఖలో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్ష సోమవారం కొనసాగింది. కార్యక్ర మంలో సమగ్ర శిక్ష జేఏసీ అధ్యక్షుడు మంగ పండరి, జేఏసీ ప్రధాన కార్యదర్శి దొమ్మాటి భాస్కర్, స్వామి, నాగార్జున, శ్రావణ్, రవి ప్రసాద్, మహేష్, రామయ్య, తిరుపతి, యాదగిరి, నర్సయ్య పాల్గొన్నారు.

స్త్రీని గౌరవించడం కర్తవ్యం

చౌటుప్పల్ : స్త్రీని గౌరవించడం ప్రతి ఒక్కరూ కర్తవ్యంగా భావించాలని వీహెచ్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీతారాంమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం యువ సంఘర్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్‌లో నిర్వహించిన వ్యక్తిత్వ చైతన్య ప్రేరణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశం శక్తివంతంగా ఉండాలంటే మహిళలను కాపాడుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నతనం నుంచే కుటుంబ వ్యవస్థపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ అనుమోజు రామాచారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏ.శ్రీనివాస్, సుదర్శన్, మహిళలు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

మోత్కూరు : హైదరాబాద్‌లోని వెల్ఫేర్ బోర్డు కార్యాలయం ఎదుట మంగళవారం నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కూరెళ్ల నర్సింహ అన్నారు. సోమవారం సీఐటీయూ అనుబంధ సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికుల సమావేశం కందుకూరి మురళి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మేడి శ్రీను, సైదులు, ఎలేందర్, మేడి మల్లేష్, సతీష్, శ్రీనివాస్, దాసరి నర్సింహ, సురేష్, యాదగిరి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సంస్థాన్‌నారాయణపురం : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, భద్రగోని చంద్రకళ, ఉప్పలపెల్లి బాలకృష్ణ, చింతకింది చంద్రమ్మ, ఉస్మాన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

భువనగిరి : వలిగొండ మండలంలోని జాలుకాల్వలో నూతనంగా నిర్మించ తలపెట్టిన పంచాయతీ భవన నిర్మాణ పనులను సోమవారం ఎంపీపీ రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, సర్పంచ్ మద్దెల సందీప్, గూడూరు శివకాంత్ రెడ్డి, కొమురెల్లి సంజీవ రెడ్డి, కీసర్ల సత్తిరెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ గీతా రెడ్డి, ఏఈ సుగుణాకర్ రావు పాల్గొన్నారు.

గొర్రెల యూనిట్ల పంపిణీ

గుండాల : మండలంలోని తుర్కలశాపురం, గంగాపురం, నూనెగూడెం గ్రామాల్లో సోమవారం రెండో విడత గొర్రెల యూనిట్లను సోమవారం ఎంపీపీ తాండ్ర అమరావతి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దార సైదులు, భిక్షమయ్య, కొర్న నరేష్, ఎండీ.ఖలీల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగూరి మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేష్, మత్స్యగిరి, ప్రత్యూష, డాక్టర్ యాకూబ్, అనిల్, రామచంద్రు యాదవ్, గోవిందు పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

మోత్కూరు : ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నల్ల వస్త్రాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు, నాయకులు కూరెళ్ల నర్సింహ, దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, చింతల కృష్ణారెడ్డి, కందుకూరి నర్సింహ్మ, లెంకల యాదగిరి, గుండు లక్ష్మి, కొంపెల్లి గంగయ్య, మెతుకు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక హంగులతో అంగన్‌వాడీ భవనం

- వెల్లంకిలో హెచ్‌పీసీఎల్ సంస్థ ఆధ్వర్యంలో రూ.19లక్షలతో నిర్మాణం
- నేడు భవనాన్ని ప్రారంభించనున్న హెచ్‌పీసీఎల్ సంస్థ డీజీఎం


హెచ్‌పీసీఎల్ సంస్థ నిర్మించిన భవనం

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం ప్రారంభానికి సిద్ధమైంది. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) సీఎస్‌ఆర్‌లో భాగంగా రూ.19లక్షల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించారు. హెచ్‌పీసీఎల్ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రతి ఆర్థిక సంవత్సరం తమ పైప్‌లైన్ వెళ్లే గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మంగళవారం సంస్థ డీజీఎం టి.రఘుపతి చేతుల మీదుగా ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. సమాజానికి ఎక్కువగా ఉపయోగపడే నిర్మాణాత్మక పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సంస్థ యజమాన్యం తెలిపారు.

సకల వసతులతో..

హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో గ్రామంలో 920 చదరపు అడుగుల విస్తీర్ణంలో అంగన్‌వాడీ భవనాన్ని సకల వసతులతో నిర్మించారు. హాలు(తరగతి గది), ఆఫీస్‌రూం, కిచెన్, స్టోర్‌రూం, వరండా, వాష్ రూమ్ ఉండే విధంగా డిజైన్ చేసి నిర్మించారు. హాలులో చిన్నారులకు చదువుపై ఆసక్తి కలిగించే బొమ్మలను వేయించారు. వరండాలో ఆరోగ్య నియమాలను రాయించారు. అంగన్‌వాడీ కేంద్రానికి పోషకాహారం తీసుకోవడానికి వచ్చే తల్లులు, గర్భిణులు కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేశారు. హాలులో సీలింగ్ ఫ్యాన్లు అమర్చారు. తల్లులు, గర్భిణులకు ఆరోగ్య పరీక్షలకు అవసరమైన ఫర్నీచర్‌ను ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీ భవనం పిల్లలకు ఆహ్లాదాన్ని పంచే విధంగా రూపుదిద్దుకున్నది. పిల్లలకు విజ్ఞానాన్ని అందించే అన్ని రకాల బొమ్మలను చిత్రీకరించారు.

ఇబ్బందులు తొలగిపోతాయి



అంగన్‌వాడీ కేంద్రానికి స్వంత భవనం లేక చాలా ఇబ్బంది పడ్డాం. అద్దెకు ఇళ్లు దొరకక, దొరికినా వసతులు లేక అసౌకర్యానికి లోనయ్యాం. హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవనం అందుబాటులోకి వస్తుండడంతో ఇబ్బందులు తొలిగిపోనున్నాయి.
– అలివేలు, అంగన్‌వాడీ టీచర్

హెచ్‌పీసీఎల్ సేవలు ఉపయోగకరం



హెచ్‌పీసీఎల్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలో చేపడుతున్న సేవాకార్యక్రమాలు చాలా ఉపయోగకరంగా ఉన్నాయి. అంగన్‌వాడీ భవనంతో పాటు గతంలో ప్యూరీఫైడ్ వాటర్ ప్లాంట్‌ను హైస్కూల్‌లో వాష్‌రూంలను నిర్మించి విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇచ్చాం. భవిష్యత్‌లో సంస్థ చేపట్టబోయే సేవా కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తాం.
– ఎడ్ల మహేందర్‌రెడ్డి, సర్పంచ్, వెల్లంకి

కులవృత్తులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం


యాదగిరిగుట్టరూరల్ : రెండో విడత గొర్రెలను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

యాదగిరిగుట్ట రూరల్: కుల వృత్తులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. సోమవారం మండలంలోని రామాజీపేట గ్రామంలో 17 మంది లబ్ధిదారులకు రెండో విడత గొర్రెలను పంపిణీని చేశా రు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కర్రె వెంకటయ్య, సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, ఉపసర్పంచ్ వీరవెల్లి శేఖర్ రెడ్డి, రాంచందర్, ఆరె స్వామి, యాదగిరి, దేవేందర్, యాదగిరి, మల్లేష్ గౌడ్, రమేష్, ఉప్పలయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కేసీఆర్ : ప్రభుత్వ విప్

ఆలేరురూరల్ : దివ్యాంగుల జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపుతున్నారని ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని స్థానిక వైఎస్ఎస్ గార్డెన్‌లో దివ్యాంగులకు పెంచిన పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, జెడ్పీటీసీ నగేష్, కౌన్సిలర్లు బేతిరాములు, జూకంటి శ్రీకాంత్, అడెపు బాలస్వామి, డైరక్టర్లు పత్తి వెంకటేష్, కుండె సంపత్ దయ్యాల సంపత్ పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

యాదగిరిగుట్ట రూరల్: మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మత్స్యకారుల సంఘం జిల్లా చైర్మన్ పాశం సంజయ్ బాబు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. సోమవారం మండలంలోని మల్లాపురం గ్రామంలోని పెద్ద చెరువులో ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొలుపుల హరినాథ్, కార్యదర్శి పల్లెపాటి బాలయ్య, డీఎఫ్ఓ రాజారాం, ఫీల్డ్ ఆఫీసర్ రవినాయక్, జిల్లా డైరెక్టర్లు బోయిని ఝాన్సీ, కృష్ణ, ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవ్, పుర్మా బాలయ్య, జహంగీర్, మల్లేష్, మహేందర్, ఆంజనేయులు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తా


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్ : ఉప ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జైకేసారం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. అస్సోనిగూడెంలో ఏర్పాటు చేసిన నూతన రేషన్‌షాప్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచ్‌లు కొర్పూరి సైదులు, చౌట వేణుగోపాల్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు డిల్లీ మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, కొత్త పర్వతాలు, చిన్నం బాలరాజు, దొడ్డి లింగస్వామి, కంచర్ల జంగయ్య, దొడ్డి శ్రీశైలం, సమిరెడ్డి జనార్దర్‌రెడ్డి, నీళ్ల శేఖర్, అలివేలు, లింగయ్య, దొడ్డి మల్లేష్, ఐలేష్, మల్లేష్, శివకుమార్ పాల్గొన్నారు.

స్వర్ణకారులపై పోలీసుల వేధింపులు అరికట్టాలి


దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరిటౌన్ : స్వర్ణ కారులపై పోలీస్ వేధింపులు అరికట్టాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న 5 మెన్ కమిటీ రిపోర్టును అమలు చేయాలన్నారు. స్వర్ణ వృత్తి చేస్తూ మరణించిన స్వర్ణ కారులకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. స్వర్ణ కారులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండపర్తి బాల చారి, సంతోష్ కుమార్, గిరిధర్ చారి, కట్ట నర్సింహా స్వామి, దాసోజు బిక్షమ చారి, రఘు, అశోక్ చారి, దేవేంద్ర చారి, మునిగంటి సాయి, నర్సింహా చారి , కొళ్లోజు శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

యాదగిరిగుట్ట: అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొలనుపాకకు చెందిన వడ్డెర సంఘం అధ్యక్షుడు పల్లెపు నర్సింహులు, నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శ్రీరాముల కర్ణాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓర్సు నర్సింహులు, గుండాల మండలం వెల్మజాల గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల గణేష్‌గౌడ్‌తో పాటు కాంగ్రెస్‌కు చెందిన సుమారు 300మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, గుండాల మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, సర్పంచ్ సంగి బాలకృష్ణ, డి.ఎస్ ప్రసాద్, రైతు బంధు కన్వీనర్ బాలమల్లుగౌడ్, ఉప సింగారం పాండు, గంగుల శ్రీనివాస్, కొలనుపాక సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, నర్సింహులు, ప్రవీణ్, జంగ స్వామి, భానుచందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

గుండాల : మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సమక్షంలో యాదగిరిగుట్ట పట్టణంలోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని విస్మరిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకే ఆ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. ఆలేరులో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ షర్ఫొద్దిన్, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య, చిందం ప్రకాష్, అన్నెపర్తి యాదగిరి, దేవరాయ రమేష్, యాదయ్య, స్వామి, శ్రీనివాస్, నర్సింహ, భాస్కర్, చారి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గేదెల షెడ్డును తొలగించాలని వినతి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని 3వవార్డులో ఉన్న గేదెల షెడ్డును తొలగించాలని కోరుతూ కాలనీవాసులు సోమవారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంగరి రమేష్, ముత్తయ్య, మురళి, అశోక్, గోపాల్, ఐలయ్య, యాదయ్య, ఇస్తారి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దోతిగూడెం గ్రామానికి చెందిన ప్రసాదం సాయికిరణ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమకూర్చిన రూ.లక్ష ఆర్థికసాయాన్ని సోమవారం మృతుడి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ అందజేశారు. కార్యక్రమంలో నర్సింహ రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, గునిగంటి రమేశ్‌గౌడ్, కందాల రఘుమారెడ్డి, సర్పంచ్ చిన్నలచ్చి లింగస్వామి, బాలెం మల్లేశ్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి : వలిగొండ మండలంలోని వర్కట్‌పెల్లికి చెందిన నాగేల్లి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందింది. సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ సమకూర్చిన రూ. 10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బద్దం సంజీవరెడ్డి ,లోడ వెంకటేష్, మీసాల సుధాకర్, బంగారి మహిపాల్, బందారపు రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

ఆత్మకూరు(ఎం): మండలంలోని రాయిపల్లిలో కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి సోమవారం గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు బీసు చందర్ గౌడ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజాల సుమతి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, గుడి చైర్మన్ ముద్దసాని ఆంజనేయులు, పంజాల రామకృష్ణ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు అన్నిరాజకీయ పార్టీలు ప్రాధాన్యం కల్పించాలి

బొమ్మలరామారం : ముదిరాజ్‌లకు అన్నిరాజకీయ పార్టీలు ప్రాధాన్యం కల్పించాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో సోమవారం ముదిరాజ్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, సంఘం మండల నాయకులు రాగుల బల్‌రాం, ఎలబోయిన రవిశంకర్, మేడబోయిన గణేష్, జింక నరేందర్,భాను, శ్రీహరి పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

బొమ్మలరామారం : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని రజక సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భూపాల్, భరత్ కుమార్, లింగం, అనిల్, బాలకృష్ణ, జంగయ్య, పాపులు, లింగయ్య, నర్సింహ, రాములు, నగేష్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా భూపాల్‌రెడ్డి

తుర్కపల్లి: యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా విన్‌రెడ్డి భూపాల్‌రెడ్డిని నియమిస్తూ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, రమేశ్, వినాయక్, ఆగభూషి, పోషయ్య పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

ఆత్మకూరు(ఎం): హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీఓ బందారు యాదగిరి అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ పద్మావతి, ఏపీఓ బి. రమేష్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

తుర్కపల్లి: మండలంలోని నాగాయపల్లి గ్రామంలో మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ మహ్మద్ రహెమద్ షరీఫ్, హరి, మనీష్, ప్రియంక, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్


మున్సిపల్ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన 19 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం గ్రేడ్–4 కార్యదర్శులుగా మారుస్తూ ఇచ్చిన ఉత్తర్వుల కాపీలను అందజేశారు. అదేవిధంగా మండలంలోని పాటిమట్ల గ్రామంలో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకు, పైపు లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోత్కూరు, తిరుమలగిరి మున్సిపాలిటీలను మంత్రి కేటీఆర్ సహకారంతో అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానన్నారు.

సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలి

ఉపాధ్యాయులు సేవా కార్యక్రమాలను వి స్తృతం చేయాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎస్‌యూటీఎఫ్, పీఆర్‌టీయూటీఎస్, రెడ్‌క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని శారద క్లినిక్ ఆవరణలో నిర్వహించిన రక్త దాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయా కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పీటీసీ గోరుపల్లి శారద సంతోష్‌రెడ్డి, కార్యక్రమంలో మున్సిపల్, మండల పరిషత్ వైస్ చైర్మన్లు బొల్లెపల్లి వెంకటయ్య, బుషిపాక లక్ష్మి, కౌన్సిలర్లు బి.కళ్యాణ్‌చక్రవర్తి, పురుగుల వెంకన్న, గుర్రం కవిత, శిరీష, లెంకల సుజాత, మలిపెద్ది రజిత, వనం స్వామి, దబ్బెటి విజయ, కుమారస్వామి, గనగాని నర్సింహ, ఎండీ.అబ్దుల్ నబీ, ఎండీ షాహిన్‌సుల్తానా, కమిషనర్ శ్రీకాంత్, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ కె.రామ్‌ప్రసాద్, డీపీఓ సునంద, డీఎల్‌పీఓ యాదయ్య,మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి, తీపిరెడ్డి మేఘారెడ్డి, కె.యాకూబ్‌రెడ్డి, మహేంద్రనాథ్, సర్పంచ్ దండబోయిన మల్లేష్, సోంమల్లు, రమేష్, శ్రీనివాస్, అనిల్‌కుమార్, పిచ్చయ్య, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మినర్సింహరెడ్డి, పీఆర్‌టీయూ, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు మెతుకు సైదులు, వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఎన్.చారి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మోత్కూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ సోమవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో నిలిగొండ మత్స్యగిరి, భాస్కర్ ఉన్నారు.

అడ్డగూడూరు : అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం చిర్రగూడూర్ గ్రామంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్యల కూతురు శ్రీరాముల ఉషారాణి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కమ్మంపాటి పరమేష్, ఎంపీపీ దర్శనాల అంజయ్య, రచ్చకల్పన లక్ష్మీనర్సింహారెడ్డి , జెడ్పీటీసీలు శ్రీరాముల జ్యోతి అయోధ్య, శారదసంతోష్‌రెడ్డి, సావిత్రిమేఘారెడ్డి, వెంకటేశ్వర్లు, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, చౌగోని సత్యంగౌడ్, కొణతం యాకుబ్‌రెడ్డి పాల్గొన్నారు.

‘సొంత రాజ్యాంగం కొనసాగిస్తున్న ఎమ్మెల్యే’


శిలాఫలకం వద్ద మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు

మోత్కూరు : తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సొంత రాజ్యాంగం కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు, అడ్వకేట్ పర్రెపాటి యుగేంధర్ విమర్శించారు. మోత్కూరులో ఎమ్మెల్యే కిషోర్ పర్యటనను అడ్డుకుంటామని యుగేంధర్ ఆదివారం ప్రకటించిన నేపథ్యంలో అఖిలపక్ష నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఇందుకు నిరసనగా సోమవారం ఆయన అఖిలపక్ష నాయకులతో కలిసి శిలాఫలకం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గుండగోని రామచంద్రు, పైళ్ల యాదిరెడ్డి, గౌరు శ్రీనివాస్, పల్లపు సమ్మయ్య, సజ్జనం మనోహర్, యాదగిరి, నర్సింహ, శ్రీరామ్, లేవి, మత్స్యగిరి, శ్రీను, కిరణ్ పాల్గొన్నారు.

అఖిలపక్ష నాయకుల అరెస్టు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పర్యటనను అడ్డుకుంటామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, అడ్వకేట్ పర్రెపాటి యుగేందర్ ప్రకటించిన నేపథ్యంలో సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నుంచి మోత్కూరుకు వస్తున్న యుగేందర్‌ను ఆత్మకూరు(ఎం)లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అవిశెట్టి అవిలుమల్లు, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు బయ్యని రాజులను అరెస్టు చేసి రామన్నపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు ప్లకార్డులతో ఎమ్మెల్యేకు నిరసన తెలిపేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు మందుల సురేష్, పల్లపు సమ్మయ్య, పల్లపు లేవి, శ్రీరామ్, మత్స్యగిరి, కూరెళ్ల కిరణ్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

పార్కు స్థలాన్ని కాపాడాలి


మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీమిత్ర టౌన్‌షిప్‌లో గల బెనోని వెంచర్‌లోని సర్వే నెంబర్‌లో 621 నుంచి 698లో గల మున్సిపాలిటీకి చెందిన 9వేల గజాల పార్కు స్థలాన్ని కొందరూ కబ్జా చేస్తున్నారని వెంటనే పార్కు స్థలాన్ని కాపాడాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్ యాదవ్ అన్నారు. సోమవారం ఆక్రమణకు గురవుతున్న పార్కు స్థలాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసస్వామికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మర్రి నర్సింహారెడ్డి, రఘుమారెడ్డి, గునిగంటి రమేశ్‌గౌడ్, బందారు ప్రకాశ్‌రెడ్డి, చిలుక బుచ్చయ్య, టింగిల్‌కార్ వెంకటేశం, మక్తాల రమేశ్, మర్రి రాజిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రావుల అనిల్, పాండు, ఎండీ లాయిక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ


కాటమయ్య బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ అని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన కాటమయ్య బోనాల వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనవెంట పార్టీ నాయకులు మందడి ఉదయ్‌రెడ్డి, కమ్మంపాటి శ్రీనివాస్, పోచబోయిన మల్లేశం, పోతరాజు సాయి, గొరిగె నర్సింహ, పాడిచేటి కిషన్, రామిని రమేష్, బొడ్డు అల్లయ్య, జాడ సంతోష్, లవనం రాము, శివ, గంగాపురం యాదయ్య, ఉపేందర్, కల్యాణ్ ఉన్నారు.

కనులపండువగా బీరప్ప బోనాలు..


మండల కేంద్రంలోని కుర్మ కులస్తులు బీరప్ప బోనాల వేడుకలను కనులపండువగా నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దకురుమ లక్ష్మన్, సెల్వోజీ, ఈతాపుల క్రాంతికుమార్, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, వార్డుసభ్యురాలు ప్రమీల మల్లేశం, గొరిగె శంకరయ్య, అంజయ్య, రమేష్, దోనకొండ జంగయ్య, మల్లయ్య, మోటె మహేష్, కొండె వెంకటేష్, మోటె నరేష్, శంకర్ పాల్గొన్నారు.

ట్రిబ్యునల్ తీర్పును పాటించాలి

చౌటుప్పల్ : తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ విషయంలో ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పును పాటించాలని సీనియర్ సిటిజన్, తల్లిదండ్రుల సంరక్షణ ట్రిబ్యునల్ చైర్మన్ జగన్నాథరావు అన్నారు. మండల పరిధిలోని జైకేసారం గ్రామానికి చెందిన సమిరెడ్డి పార్వతమ్మ ఇటీవల ఇచ్చిన ఫిర్యాదుపై ట్రిబ్యునల్ కార్యాలయంలో సోమవారం విచారణ నిర్వహించారు. ప్రతినెల రూ. 8వేలు చెల్లించడంతో పాటు వైద్య ఖర్చులు భరించాలని, గ్రామంలోని ఇంటిని తనకే కేటాయించాలని కుమారుడిని ఆదేశిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కార్యక్రమంలో ట్రిబ్యునల్ సభ్యుడు, న్యాయవాది ముత్యాల సత్తిరెడ్డి, సెక్షన్ అధికారి సురేంద్రశర్మ, తదితరులు ఉన్నారు.


ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ధర్నా

భువనగిరిటౌన్ : నేషనల్ హెల్త్ మిషన్ స్కీం లో పనిచేస్తున్న అల్ క్యాడర్స్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం కలెక్టరేట్ ఎదుట కార్మికులు ధర్నా చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సామల శోభన్ బాబు, కామ్రాన్, వినోద్, సౌజన్య, మధు, శ్రీదేవి, రమేష్, సరిత, భార్గవి, శిరీష, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు

రాయిపల్లిలో నీటి తిప్పలు


పాఠశాలలోని వాటర్ ట్యాంక్ వద్ద నీళ్లు పట్టుకుంటున్న మహిళలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని రాయిపల్లి గ్రామంలో వారం రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి నీటిని సరఫరా చేసే పైప్ లైన్ ధ్వంసం కావడంతో నీటి కొరత ఏర్పడింది. దీంతో పాఠశాలలో ఉన్న వాటర్ ట్యాంకు వద్ద నీటిని తెచ్చుకుంటున్నామని గ్రామస్తులు బోనగిరి రాములమ్మ, బూతరాజు సంగీత, వాకిటి అండమ్మ, వాకిటి సైదమ్మ, అంజమ్మ తెలిపారు. మిషన్ భగీరథ కింద వేసిన పైప్‌లైన్లకు నల్లా కనెక్షన్‌లు ఇవ్వకుండా పాత పైప్‌లైన్‌కే ట్యాప్స్ ఫిటింగ్ చేసినట్లు ఆరోపించారు.

ఫలహారం బండి ఊరేగింపు

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గుండ్లపల్లిలో మహంకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి ఫలహారం బండిని ఊరేగించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి, ఫలహారం బండి ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి యూత్ సభ్యులు ముక్కెర్ల సతీష్‌యాదవ్, గడ్డమీద నవీన్ కుమార్ గౌడ్, బండ అనిల్ కుమార్ యాదవ్, బండ ప్రేమ్ కుమార్ యాదవ్, శేఖర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

భువనగిరి : నూతన ఓటరు నమోదుపై బూత్ స్థాయి అధికారులకు వివిధ రాజకీయ నాయకులకు వలిగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో తుమ్మల వెంకటరెడ్డి, స్వామి, మహేష్ , ఆర్ఐ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.